ప్రభుత్వ కళాశాలను సందర్శిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఏండ్ల చరిత్ర ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థలో ఉందని, వెంటనే నూతన భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కళాశాల పూర్వ విద్యార్థులు ఎమ్మెల్సీని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఎడ్ల వేణుమాధవ్, మంగళంపల్లి కన్న, వెంకన్న, గంగాధర్, రఘు, శంకర్, కర్పూరపు గోపీ పాల్గొన్నారు.

వెంకట్రామ్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న రామ్మోహన్‌రెడ్డి

వెంకట్రామ్‌కు నివాళి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : పట్టణానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బానోత్ వెంకట్రామ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా వెంకట్రామ్ చిత్రపటం వద్ద పలువురు బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, హరి సింగ్, రఘు, భూక్యా రవి, కృష్ణ, భిక్షం పాల్గొన్నారు.

నష్ట పరిహారం అందించాలి

ఎలుగు వెంకన్న

కేసముద్రం, సెప్టెంబర్ 23 : ఇటీవల కురిసిన వర్షాలకు దుకాణంలోకి వరద నీరు చేరి సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లినా, నేటికీ ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని బాధితుడు ఎలుగు వెంకన్న అన్నారు. ఈ మేరకు తనను ఆదుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో డబ్బు దుకాణం ఏర్పాటు చేసి, సౌండ్ బాక్స్‌లు, ఆంపిల్ వైర్లు కిరాయికి ఇవ్వడంతోపాటు ఫొటో ఫ్రేమ్‌లు, పూజా సామగ్రి అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు దుకాణంలోని వరద నీరు చేరి సామగ్రి మొత్తం తడిచి సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : పట్టణంలోని సీవీ రామన్ శ్లోక కిడ్జ్ ప్లే స్కూల్ విద్యార్థులు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి 9 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్‌ను సాధించినట్లు ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ జాస్తి ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కరాటే ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో తమకు తాము రక్షించుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హస్వికి, ఐశ్వన్, రోహిత్, సాయి హర్షిత్, సాత్విక్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాలమై.. కరువొచ్చి..

- నర్సింహులపేట మండలంలో తెగిన 8 చెరువులు, కుంటలు
- 560 ఎకరాల్లో వరి పొలాల పరిస్థితి ప్రశార్థకం

నీళ్లు లేక వెలవెల పోతున్న పడమటిగూడెం గుండ్ల చెరువు

నర్సింహులపేట, సెప్టెంబర్ 23 : ఈసారి కాలమైనా.. కరువుఛాయలే కనిపిస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నడూ లేనివిధంగా నర్సింహులపేట మండల వ్యాప్తంగా 40 సెంటీమీటర్ల వర్షం కురిసి, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. పంటలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వరదల ఉధృతికి మండలంలో 8 చెరువులు, కుంటలు తెగిపోయి నీరంతా వృథాగా పోయింది. ఆకేరు వాగు ఉగ్రరూపం దాల్చడంతో వాగుకు ఇరువైపులా పొలాలు కొట్టుకుపోయాయి. దీంతో చెరువులు, కుంటలపై ఆధారపడి సాగు చేసిన 506 ఎకరాల్లో వరి పొలాల పరిస్థితి ప్రశార్థకంగా మారింది. మండల కేంద్రంలోని బంధం చెరువు కింద సాగవుతున్న 104 ఎకరాలు, జయపురం అన్నాసానికుంట కింద 36.36 ఎకరాలు, పడమటిగూడెం గుండ్ల చెరువు కింద 69 ఎకరాలు, వంతడపల ముత్యాలమ్మ కుంట కింద 14 ఎకరాలు, గోల్తండా కొత్తకుంట కింద 57.13 ఎకరాలు, రామన్నగూడెం గణేశ్ చెరువు కింద 133 ఎకరాలు, ముంగిముగుడు వెంకమ్మ చెరువు కింద 88.23, పెద్దనాగారం రాగి బంధం చెరువు కింద 31.7 ఎకరాల్లో పొలాలు సాగవుతున్నాయి. అయితే, ఇటీవల కురిసిన వర్షాలకు ఈ చెరువులు, కుంటల కట్టలు తెగిపోవడంతో నీరంతా వృథాగా బయటకు వెళ్లిపోయింది. వాటి ఆధారపడి సాగు చేసిన వరి పొలాలు వాన కాలంలో పండే అవకాశం లేదని రైతు ఆవేదన చెందుతున్నారు. వాన కాలంలో వరి సాగు సమయంలో ఎండలు దంచి కొట్టడంతో ఓ దశలో పంటలు ఎండిపోతాయని భయపడిన రైతులు.. ఇప్పుడు కాలమై కరువొచ్చిందని కన్నీటి పర్యంతమవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గండి పడిన చెరువులు, కుంటల కట్టలను పూడ్చివేసి పొలాలకు సాగునీరు అందించాలని కోరుతున్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థుల అల్పాహారాన్ని పరిశీలిస్తున్న ఎంపీ బలరాంనాయక్

బయ్యారం, సెప్టెంబర్ 23 : విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఎంపీ బలరాంనాయక్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం ఆయన మండలంలోని నామాలపాడు ఏకలవ్య పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు, కిచెన్ రూమ్‌ను పరిశీలించారు. మెనూ ప్రకా రం భోజనం అందుతున్నదా.. లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని, సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, కోచ్ అనిల్, నాయకులు నీతారాంరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

28న లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

డోర్నకల్ , సెప్టెంబర్ 23 : మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఈ నెల 28న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియో గం చేసుకోవాలని అడిషనల్ ఎస్పీ చెన్నయ్య అన్నారు. సోమవారం ఆయన డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేశారు. తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన ఓ కు టుంబానికి ఆస్తి విషయంలో తగాదా రాగా, ఆ కుటుంబానికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత కొడుకులు, కూతుళ్లపై ఉంటుందన్నారు. లోక్ అదాలత్‌లో కేసుల విషయంలో రాజీ పడితే పూర్తిగా మూసివేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ భూక్యా రాజేశ్, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ స్వాధీనం అడ్డగింత

సబ్‌స్టేషన్ స్థలయజమానులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ

బయ్యారం, సెప్టెంబర్ 23 : బయ్యారం, గార్ల మండలాల సరిహద్దు సత్యనారాయణపురం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సోమవారం విద్యుత్ అధికారులు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా స్థల యజమానులు అడ్డుకున్నారు. బాధితుల కథనం ప్రకారం.. బయ్యారం మండలం సంత్రాలపోడ్ తండాకు చెందిన గుగులోత్ బాల్‌సింగ్ సబ్‌స్టేషన్ నిర్మాణం సమయంలో 18 గుంటల భూమిని ఇచ్చాడు. అందులో 2021లో రూ.2కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మించగా, ప్రారంభానికి వచ్చిన అప్పటి మంత్రి సత్యవతిని స్థల యజమాని బాల్‌సింగ్ అప్పటికే మృతిచెందడంతో అతడి భార్య కౌస ల్య, కొడుకులు మల్సూర్, వినోద్ అడ్డుకున్నారు. విద్యుత్ అధికారులు తమ కుమారుడికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన తర్వాతే సబ్‌స్టేషన్‌ను అప్పగిస్తామని తాళాలు వేసుకున్నారు. ఈ క్రమంలో మంత్రి చొరవ కారణంగా సబ్‌స్టేషన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఆపరేటర్‌గా ఉద్యోగం ఇచ్చేందుకు ట్రాన్స్ అధికారులు ఒప్పుకున్నారు. అయితే, తాము చాలా నష్టపోయామని, పర్మినెంట్ ఉద్యో గం ఇవ్వాలని పట్టుబట్టడంతో నాలుగేళ్లుగా సబ్‌స్టేషన్ నిరుపయోగంగా మారింది. ఈ క్రమంలో విద్యుత్ సమస్యను తీర్చేందుకు సబ్‌స్టేషన్ అవసరముండటంతో రెండు రోజులుగా స్థల యజమానులతో ట్రాన్స్‌కో అధికారులు చర్చలు జరుపుతున్నా వారు ఒప్పుకోలేదు. ఈ క్రమంలో సోమవారం ట్రాన్స్‌కో డీఈ విజయ్, గార్ల బయ్యారం సీఐ రవికుమార్ సహకారంతో సబ్‌స్టేషన్‌ను స్వాధీన పర్చుకునేందుకు ప్రయత్నించగా మళ్లీ భూ యజమానులు కౌసల్య, కొడుకు వినోద్ అడ్డుకున్నారు. నిబంధనల ప్రకారం తొలుత కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం ఇస్తారని, అనంతరం పర్మినెంట్ అవుతుందని, సహకరించాలని సీఐ వారికి అవగాహన కల్పించారు. రెండు రోజుల్లో నిర్ణయం చెప్పాలని, లేకుంటే స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

కొరిపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దయాకర్‌రావు

కార్యకర్తలకు అండగా ఉంటా...

మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, సెప్టెంబర్ 23 : ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం కొరిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ఎర్ర వెంకన్నను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, నాయకులు యాదగిరిరావు, సుధీర్‌కుమార్, జ్ఞానేశ్వరాచారి, రాము, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

రూ.5 లక్షలతో ఉడాయించిన దంపతులు

ఆందోళనలో కాలనీవాసులు.., పోలీసులకు ఫిర్యాదు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : రూ.5లక్షలతో దంపతులు ఉడాయించిన ఘటన మహబూబాబాద్ పట్టణంలో సోమవారం జరిగింది. పట్టణంలోని వెంకటేశ్వరబజార్‌కు చెందిన బాధితులు వెంకటమ్మ, సుజాత, మమత, రూరిత కథనం ప్రకారం.. భద్రాది కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన ఉదయ్, లలిత దంపతులు కొంతకాలంగా పట్టణంలోని వెంకటేశ్వర బజార్‌లో ఇంటిని అద్దెకు తీసుకొని కిరాణా షాపు పెట్టుకొని జీవిస్తున్నారు. లలిత స్థానికంగా ఉండే మహిళా గ్రూపులో సభ్యురాలిగా చేరింది. ఇంటి యాజమాని వద్ద, కిరాణం షాపు చుట్టు పక్కల వారి నుంచి రూ.3 లక్షలు, మైక్రో ఫైనాన్స్ పేరుతో రూ.2లక్షలు మొత్తం రూ.5లక్షల వరకు అప్పు తీసుకున్నారు. రెండు నెలలు వడ్డీ చెల్లించారు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయారు. బాధితులు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ అని వస్తున్నది. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలి

అదనపు కలెక్టర్ ముస్లింల వినతి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : మండల శివారులోని బేతోలు గ్రామంలో బతుకమ్మఘాట్‌ను ఏర్పాటు చేయాలని సోమవారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోకు మాజీ వార్డు సభ్యులు ఎస్‌కే ఖాదర్‌బాబా, ముస్లిం సోదరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బేతోలు గ్రామంలో వెయ్యిమంది మహిళలు తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారని, బతుకమ్మఘాట్ లేక మహిళలు హైవేపై ఆడుకుంటున్నారని అన్నారు. రోడ్డుకు ఆనుకొని ఉన్న మైసమ్మ కుంట వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, జావిద్, సోహెల్, జానీ, షరీఫ్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు 133 వినతులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : గ్రీవెన్స్‌కు వచ్చిన వినతులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి 32, వ్యవసాయానికి సంబంధించి 10, మున్సిపాలిటీ పరిధిలో సమస్యలకు సంబంధించి 11, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 4, ఇతర శాఖలకు 76 మొత్తం 133 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను గుర్తించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగన్న అన్నారు. బ్లాక్ డే సందర్భంగా సోమవారం పట్టణంలోని మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వీడి, లాభం చేకూర్చే చట్టాలను తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో వెంకన్న, జనార్దన్, నారాయణ పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : మండలంలోని ఈదులపూసపల్లి గ్రామం ఎస్సీకాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి కోరారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపోయిందని, మురుగు నీరు రోడ్లపైకి వస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, సర్వేశ్వర్ పాల్గొన్నారు.

ఆర్సీవో కార్యాలయాన్ని తరలించొద్దు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆర్సీవో కార్యాలయాన్ని ములుగు జిల్లాకు తరలించే కుట్రలను మానుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సూర్యప్రకాశ్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆర్సీవో కార్యాలయంలో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అత్యధికంగా గిరిజన విద్యార్థులు ఉన్నారని, 16 గురుకులాలు కూడా ఇక్కడే ఉన్నందున ఆర్సీవో కార్యాలయాన్ని తరలించే ప్రక్రియను విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో చందు తరుణ్, వినయ్, సాగర్ పాల్గొన్నారు.

ఉద్యమాలను బలోపేతం చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : పాఠశాల విద్యార్థుల సమస్యలపై విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పీడీఎస్‌యూ 50వసంతాల సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్య, ఉద్యోగాలపై పీడీఎస్‌యూ నిరంతరం ఉద్యమిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాకేశ్, మహేందర్, మనోజ్, విజయ్, తదితరలు పాల్గొన్నారు.

'నిరంకుశ వ్యవస్థ ఏర్పాటు ప్రమాదం'

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : దేశంలో నిరంకుశ వ్యవస్థ ఏర్పాటు చాలా ప్రమాదకరని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మనోహర్ అన్నారు. సోమవారం పట్టణంలోని నలంద కళాశాలలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో 'కుల నిర్మూలన ఆచరణాత్మకత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్య అనేది దేశంలో అంధకారంలోకి వెళ్లే అవకాశం ఉందన్నారు. మతం, భక్తి పేరుతో అశాస్త్రీయ విలువలను పెంపొందించే చర్యలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, సత్యం, పైండ్ల యాకయ్య, రజియా, రంగయ్య పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

కేసముద్రం, సెప్టెంబర్ 23 : కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. ఈ మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమీపంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో కార్మికులు సుంచు శ్రావణ్, లింగాడపు యాకయ్య, దుర్గం ఏసు, వెంకన్న, తిరుపతయ్య, మైదం పవన్, సంజీవ, లలిత, కవిత, యాకమ్మ, సందీప్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత?

గూడూరు, సెప్టెంబర్ 23 : మండలంలోని మచ్చర్ల గ్రామంలో పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సోమవారం కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఓ వాహనంలో గంజాయిని తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు మచ్చర్ల గ్రామం వద్ద పట్టుకున్నట్లు తెలిసింది. విచారణ అనంతరం పోలీస్ ఉన్నతాధికారుల సమక్షంలో రేపు వివరాలను వెల్లడించనున్నట్లు తెలిసింది.

యూనిఫాంలు ఇవ్వాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 23 : పారిశుధ్య కార్మికులకు యూనిఫాం, కిట్‌ను అందజేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య అధికారులను కోరాడు. ఈ మేరకు సోమవారం మండలకేంద్రంలో ఎంపీడీవో బాలరాజుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్తూరి నర్సయ్య, కృష్ణ, వెంకన్న, రామకోటి రఘు, కిషన్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కేసముద్రం, సెప్టెంబర్ 23 : ఇటీవల మహబూబాబాద్‌లో త్రిదండి చిన్నజియర్ స్వామి ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ సోమవారం తెలిపారు. వ్యాసరచన పోటీల్లో నలమాస లాస్యశ్రీ, ఉట్కూరి సాక్షర ప్రథమ, బీరెల్లి ఓంసాయి, గోవింద శ్రీ విద్య ద్వితీయ, చిత్రలేఖనంలో దేవరాజ్ ఆనంద్ ప్రథమ, నిహారిక ద్వితీయ బహుమతులు సాధించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన వేడుకల్లో త్రిదండి చిన్నజియర్ స్వామి చేతులమీదుగా అవార్డులు స్వీకరించినట్లు తెలిపారు.

మెరుగైన విద్యను అందించాలి

మహబూబాబాద్ రూరల్: విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని జిల్లా ఇంటర్ అధికారి మదార్ అన్నారు. సోమవారం ఆయన జిల్లాలోని పలు కస్తూర్బా, జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి మాట్లాడారు. కళాశాలల్లో ఇంగ్లిష్, సైన్స్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని, నిర్ణీత సమయంలో సిలబస్‌ను పూర్తి చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

30 వరకు ఇంటర్‌లో ప్రవేశాలు

మహబూబాబాద్ రూరల్ : ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు పొందేందుకు ఈ నెల 30 వరకు అవకాశం ఉందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నిలిచిన వైద్య సంచార వాహనం

రహదారిపై నిలిచిన ఆర్‌బీఎస్‌కే వాహనం

బయ్యారం, సెప్టెంబర్ 23 : సంచార వైద్య సేవలందించే ఆర్‌బీఎస్‌కే వాహనం రహదారిపై నిలిచిపోయి, వైద్య సేవలకు ఆటంకం కలిగింది. బయ్యారం ఏజెన్సీ మిర్యాలపెంట గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు చేసేందుకు వెళ్తున్న ఆర్‌బీఎస్‌కే (సంచార) వాహనం సత్యనారాయణపురం వద్ద టైర్ పేలిపోవడంతో రహదారిపై నిలిచిపోయింది. దీంతో వైద్య సిబ్బంది బైక్‌పై పాఠశాలకు వెళ్లాల్సి వైద్యసేవలు అందించారు. కాగా, బడ్జెట్ మంజూరైనా మూడు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో వెహికల్ మెయింటెనెన్స్ సరిగ్గా లేక సమస్య తలెత్తినట్లు నిర్వాహకులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

కురవి, సెప్టెంబర్ 23: మండల కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బ్లాక్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు పోతుగంటి మల్లయ్య మాట్లాడుతూ... కార్మికులకు రూ.26వేల వేతనం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్‌లను ఆమోదించిన సెప్టెంబర్ 23ను బ్లాక్ డేగా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఇర్రి సుధాకర్, గుగులోత్ సరోజ, మాటేటి జ్యోతి, కొప్పెర సుజిత, హేమలత, అప్పల కమలమ్మ, శైలజ, ఉపేందర్, వెంకన్న, రాధిక, గండమల్ల రాజు, పాల్గొన్నారు.

స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 23 : ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం బ్లాక్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల తిలక్‌బాబు, బొల్లం ఎల్లయ్య, రవి, ఐలేశ్, శ్రీను, యాకన్న, చాంద్‌పాష, విజయ, వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌లో తనిఖీ

దంతాలపల్లి, సెప్టెంబర్ 23 : పెద్దముప్పారంలోని ఎస్సీ హాస్టల్‌ను సోమవారం ఎంపీడీవో వివేక్‌రామ్ తనిఖీ చేశారు. విద్యార్థుల గదులు, వంటగది, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు భోజనం నాణ్యతగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో అప్సర్‌పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 23 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డీఎస్పీ తిరుపతిరావు సూచించారు. సోమవారం మండల శివారులోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్ వంటి క్రీడలను నేర్పించాలని పీడీ మోహన్‌నాయక్‌ను ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు చెస్ బోర్డ్, క్రికెట్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సర్వయ్య, ఎస్సై దీపికారెడ్డి, పాఠశాల హెడ్‌మాస్టర్ సక్రూనాయక్, ఉ